నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

24 సోమవారం, జూన్ 2024 పేజీలు: 08

# విద్యకు మించిన ఆస్తి లేదు

## ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన ఆస్తి చదువే అని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బుశెట్టి కళ్యాణమండపం నందు సివియస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థ వారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 10వతరగతి నందు అధిక మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాకంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ విద్యకు మించిన ఆస్తి లేదన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికి ఉపయోగపడేలా చూసుకోవాలని తెలిపారు.

# లక్ష్మీనరసమ్మకు న్యాయం జరిగేనా?

వృద్ధురాలు గోడు పట్టించుకోరు ఎందుకు?
ఫిర్యాదు చేస్తే చర్యలేవి?
బాధితుల పైనే వేధింపులా?
కిడ్నాప్ చేసి వేధించారని చెబుతున్న స్పందించరేమి?
కిడ్నాప్ చేసిన వారిపై చర్యలేవి?
వెనుక ఉండి నడిపిస్తున్నది ఎవరు?



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్లో న్యాయం జరగాలంటే వారికి రికమండేషన్ అయినా ఉండాలి, లేదా పరపతి అయినా ఉండాలి. సామాన్యులకు మాత్రం న్యాయం జరిగే పరిస్థితి మచ్చుకైనా కనిపించడం లేదు. ఇలా ఎందుకు అనాల్సి వస్తుందంటే ఒక వృద్ధురాలిని కొందరు వ్యక్తులు పట్టపగలు అందరూ చూస్తుండగానే కిడ్నాప్ చేసి నాలుగు రోజులు చిత్రహింసలు చేసి, ఆమె దగ్గర ఉన్న వస్తువులు దోచుకుని, ఆమె ఆస్తిని కాజేసేందుకు బాండ్లపై సంతకాలు పెట్టించుకుని వేదించి మరి నడిరోడ్డులో వదిలేస్తే, ఆమె తనను కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేశారని, వారి వెనుక తమ బంధువుల హస్తం ఉందని పాత్రికేయులతో పోలీసులతో నెత్తి నోరు బాదుకున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. వివరాల్లోకి వెళ్తే కుడుముల లక్ష్మీ నరసమ్మ అనే వృద్ధురాలు కొద్ది కాలంగా కుటుంబ గొడవలతో మన్నూరులో ఒంటరిగా కాపురం ఉంది. ఈమె కొడుకులు కువైట్ లో ఉండడం, కొడుకు కోడలికి కుటుంబ కలహాలు ఉండడంతో, గతంలో ఈమె పైన కోడలు కేసులు పెట్టడం వాటిపై కోర్టులో కేసులు నడుస్తుండడంతో ఎందుకు 4లో

# బాధ్యతలు స్వీకరించిన మంత్రి రాముడు

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు

## త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



రాయచోటి, మేజర్‌న్యూస్: రాష్ట్ర రవాణా, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ఆదివారం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర సచివాలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఆయనకు వేద పండితులు పూర్ణ కుంభం తోను, అధికారులు పుష్ప గుచ్చాలను అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భగవంతునికి షోడశోపచారా పూజ నిర్వహించిన అనంతరం సీట్లో ఆసీనులు అయ్యారు. అనంతరం ప్రకాశం జిల్లా దర్శిలో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైవింగ్ శిక్షణ, రీసెర్చ్ సంస్థను ఏర్పాటు చేసే ఫైలుపై మంత్రి తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని త్వరలోనే కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం పథకంలో ఎదురయ్యే లోటు పాట్లు మన రాష్ట్రంలో తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది నిరుపేద క్రీడాకారులను ప్రోత్స హించే విధంగా పలు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, జీవి రవి వర్మ, చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్. వై శ్రీనివాస్, క్రీడా శాఖ ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ వెంకటరమణ, యువజన సర్వీసెస్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ, ఎన్సీసీ అసిస్టెంట్ డైరెక్టర్ జియా తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

# మంగంపేట పాల్వరైజింగ్ మిల్లులు, ముగ్గురాయి ఆధారిత కుటుంబాలను ఆదుకోండి

## . కిషన్ రెడ్డినీ లేఖ ద్వారా కోరిన బిజెపి నాయకులు జై భారత్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: గనుల శాఖ మంత్రి కార్యాలయం నందు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి యువ నాయకులు జై భారత్ రెడ్డి మంగంపేట సమస్యలపై లేఖన సమర్పించారు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన విలువైన నాణ్యమైన ముగ్గు రాయి ఖనిజం మంగంపేట గనులలో లభ్యమవుతుందని స్థానిక మంగంపేట గనులు ఆధారంగా గృహాలు భూములు కోల్పోయిన వారు మిల్లులు నిర్మించుకొని ప్రత్యక్షంగా పరోక్షంగా వారు లబ్ధి పొందడంతో పాటు స్థానిక ప్రజానీకానికి వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని గతంలో స్థానిక మిల్లులకి ముగ్గురాయిని అమ్మి ఎపిఎండిసి మంగపేట మైనింగ్ శాఖ వారు సహకరించే వారని మంగంపేట ముగ్గు రాయి ఆధారిత ప్రజలకి జీవన ప్రమాణంగా ముగ్గురై ఆధారితంగా ఉండేదని 5 సంవత్సరములుగా ఆంధ్రప్రదేశ్ మంగంపేట గనుల శాఖ నేరుకా విదేశాలకి రాయిని ఎగుమతి కి సహకరించడం ద్వారా స్థానిక ముగ్గురాయి క్రషింగ్ మిల్లులు ఆధారిత ప్రజానీకం తమ జీవనాలు ప్రశ్నార్థకంగా మారి సంథింగ్ సందిగ్ధంలో చిక్కుకున్నారని ఆంధ్రప్రదేశ్ మంగంపేట గనుల విస్తరణ కోసం సహకరించిన మంగంపేట మిల్లుల యాజమాన్యం కు గ్రామ ప్రజలకు జీవన ప్రమాణాలను మెరుగుపరిచేతిసిగా ఆలోచన చేసి స్థానిక మిల్లులకు ముగ్గురాయి విక్రయించి ప్రత్యక్షంగా పరోక్షంగా స్థానిక ప్రజానీకాభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మా ఇష్టం ఎంతైనాలి వసూలు చేస్తాం..!

## ప్రైవేటు స్కూళ్లలో ఇష్టానుసారంగా ఫీజుల వసూళ్లు - కళ్లు మూసుకున్న విద్యాశాఖ అధికారులు




బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలులోని ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది ఫీజుల దోపిడీ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు నామమాత్రమే దీని వెనుక ఉన్న రహస్యం ఏమిటో అందరికీ తెలిసిందే. విద్యాశాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి ఆతరువాత పట్టించు కోకుండా వదిలివేస్తున్నారన్న వైనం ప్రతి సంవత్సరం ఇదే తంతు అధికారులు లంచాల మత్తులో ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు.పాఠ్య పుస్తకాలను ఇష్టారీతిగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వం ముద్రించిన,పాఠ్యపుస్తకాలనే వాడాలనే నిబంధన ఉన్నప్పటికీ ఇది అమలుకావడం లేదు ఇష్టం వచ్చిన రీతిలో ప్రైవేట్ యాజమన్యాలు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ 4లో

# శివకేశవులకు ప్రీతిపాత్రుడు హనుమంతుడు

వీరబల్లి మేజర్ న్యూస్ శివకేశవులకు అత్యంత ప్రీతిపా త్రుడు హనుమంతుడు. పురాణాలలో ఆంజనేయుని చరిత్రను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవు తోంది. అతులిత బల సంపన్నుడు, బుద్ధిశాలి నిరంతర రామ భక్తుడు, కొలిచిన వారికి అభయ ప్రదాత, బ్రహ్మచారి ఇలా కొనియాడబడే ఆంజ నేయుడు నేటికీ చిరం జీవిగా ఉన్నారు. పిన్నల నుండి పెద్దల వరకు ఆంజనేయుడ్ని కొలవని వారు లేరంటే అతిశయోక్తి ఎంత మాత్రం కాదు. మన దేశంలో, ప్రపంచంలో అత్యధిక ఆలయాలు ఆంజనేయస్వామివే కావడం విశేషం. శైవ, వైష్ణవులు ఇరువురు అత్యంత భక్తితో ఆంజనేయున్ని కొలుస్తారు. శివ, పార్వతుల పుత్రుడే ఆంజనేయుడు. ఈయన ఈశ్వర వంశసంభూతడని సూత మహర్షి ఒకనాడు తనను శౌనకాది మునులకు ఆంజనేయుని జన్మ వృత్తాంతం తెలిపారు.

# భారత రాజనీతిజ్ఞులలో అగ్రగణ్యుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : బీజేపీ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన దివస్) సందర్భంగా బీజేపీ మదనపల్లె పట్టణ శాఖ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాల యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ముఖర్జీ సేవలను కొని యాడారు.కశ్మీర్ విషయంలో ముఖర్జీ దేశంలో ఒకటే జెండా ఒక్కరే ప్రధాని ఒకటే శాసనం ఉండాలని కృషిచేశారని గుర్తు చేశారు. ముఖర్జీ నినాదాన్ని దేశ ప్రధాని నరేంద్రమోదీ దృష్టిలో ఉంచుకుని ఆర్టికల్ 370ను రద్దుచేశారని తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సాధారణంగా ప్రజా దరణ ఉన్న నాయకులు అదృశ్యమైనా, అనుమానాస్పద పరిస్థితుల్లో మరణిం చినా నిజానిజాలు తెలుసుకునేందుకు విచారణ కమిషన్ వేస్తారు. కానీ,శ్యాం ప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పద మృతిపై విచారణ కమిషన్ వేయాలన్న డిమాండ్‌ను నాటి ప్రధాని నెహ్రూ తిరస్కరించారన్నారు. డాక్టర్ ముఖర్జీ సామర్థ్యం పట్ల అపార విశ్వాసం ఉన్న గాంధీజీ ఒత్తిడితోనే ప్రధాని నెహ్రూ స్వతంత్ర హోదాతో మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగిం చారన్నారు.ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,బీజెపి సీనియర్ నాయకులు పూల నాగ రాజు, నీరుగుట్టువారిపల్లి భువనేశ్వరి సత్య,మదనపల్లి పట్టణ ప్రధాన కార్య దర్శి కోసూరి భవాని, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు సంతోష్, పట్టణ ఉపా ధ్యక్షులు బుజ్జి,కొండయ్య,విజయ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వేణుగోపాల్ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లిస్వామి నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

## కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: ఇక నుండి ప్రతి సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" ద్వారా ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించే కార్యక్రమా న్ని పటిష్ఠంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. అలాగే ఆయా శాఖల అధికారులందరూ తమ పరిధిలోని అర్జీలను "మీకోసం" వెబ్ సైట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులం దరూ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ"ను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

# బలిదానం చేసిన దేశభక్తునికి ఘన నివాళులు

లింగాల మేజర్ న్యూస్ ఖండిత భారతపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్ట మొదటి దేశభక్తుడు. జీవితంలో ప్రతిక్షణం, శరీరంలో ప్రతి కణం మాతృభూమి సేవకే సమర్పితం చేసిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండల రూరల్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలందరూ పాల్గొన్నారు విలేజ్ విలేజ య ర్రబల్లె హరిజనవాడ ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ

## నేటి నుండి అభివృద్ధి శ్రీకారం

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా అభివృద్ధిలోకి రాలేక సంవత్సరాలు గడుస్తున్నా ఎట్టకే లకు సోమవారం నుండి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టా ఉన్నట్లు తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీలు అధికారం చేపట్టిన సందర్భంలో ముక్కా రూపానందరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లి ప్రారంభానికి శ్రీకారం చుట్ట నున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు రోజుల క్రితం రవాణా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డిని కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి పలు అభివృద్ధి సమస్య లను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సుముఖం వెల్లడించి అభివృద్ధి పను లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ముక్కా రూపానంద్ రెడ్డి తెలియజేశారు. అదే కోవలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు రూపా నంద రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు కూడా ఆశగా ఎదురుచూస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆదరణకు నోచుకోని రైల్వేకోడూరు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి మొదటి అడుగుగా ప్రారంభం కానుంది. అదేవిధంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నియోజకవర్గ సమస్యలను అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు నియోజకవర్గ ముఖ్యనేతలతో చర్చించి, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచేందుకు రూపానందరెడ్డి మొదటి ప్రాధాన్యత ఆర్టీసీ బస్టాండ్ కు ఇవ్వనున్నట్లు తెలిసింది.

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా



అభివృద్ధిలోకి రాలేక సంవత్సరాలు గడుస్తున్నా ఎట్టకేలకు సోమవారం నుండి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టా ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు అధికారం చేపట్టిన సందర్భంలో ముక్కా రూపానందరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లి ప్రారంభానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. గత రెండు రోజుల క్రితం రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి పలు అభివృద్ధి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సుముఖం వెల్లడించి అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ముక్కా రూపా నంద్ రెడ్డి తెలియజేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నియోజకవర్గ సమస్యలను అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు నియోజకవర్గ ముఖ్యనేత లతో చర్చించి, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచేందుకు రూపానందరెడ్డి మొదటి ప్రాధాన్యత ఆర్టీసీ బస్టాండ్ కు ఇవ్వనున్నట్లు తెలిసింది.

# నూతన మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన పి.సురేంద్ర యాదవ్



కురబలకోట, మేజర్ న్యూస్ : ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి, చంద్రబాబు నాయు డు మంత్రి మండలిలోని పలు వురు మంత్రులు తమ బాధ్యత లను స్వీకరించారు. ఈ నేపథ్యం లో ఆదివారం టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఎక్సైజ్,గనులు,భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,క్రీడలు,యువజన సాంస్కృతిక శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలను వారివారి ఛాంబర్ల లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన మంత్రి మండలి కూర్పు అద్భుతంగా ఉందని కితాబునిచ్చారు. అసెంబ్లీకి రావ డానికి మాజీ సీఎం జగన్, వైసీపీ ఎమ్మెల్యేలకు మొహం చాలటం లేదన్నారు. ఏపీలో వైకాపా దాదాపు కనుమరుగైపోయినట్లేనని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,మనోహర్ నాయుడు,శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రాజంపేట, మేజర్ న్యూస్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూని యన్ అమరావతి సర్కిల్ రాజంపేట రీజియన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ఎస్బిఐ రాజంపేట ఏడిబి శాఖలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ నాయకులు దివంగత నేత కామ్ వై. తారక నాథ్ 20వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం ఆనవాయితీ వస్తుందని, ఇందులో భాగంగా రక్త దాన శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టాఫ్ యూనియన్ నాయకులు ఎం విరూ పాక్ష రాజు, స్థానిక యూనియన్ నాయకులు నసీర్ అహ్మద్ హాజరయ్యారు. రాజంపేట రీజియన్ లో ఉన్న 40 శాఖల నుండి ఉద్యోగులు ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొని 51 యూనిట్లు రక్తదానం చేశారు. ఈ సంద ర్భంగా ఎస్బిఐ ఉద్యోగులు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మరొక రికి ప్రాణదానం చేయవచ్చని, బ్యాంక్ ద్వారా ప్రజలకు సేవలు అందించడమే కాకుండా ఇలాంటి మంచి కార్యక్రమాల ద్వారా ఎంతో కొంత మంది ప్రాణా పాయం నుండి బయటపడేందుకు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఎస్బిఐ ఉద్యోగుల తరఫున ప్రజలకు మంచి సేవలతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేపడతామని వారు తెలియజేశారు.

# అబూ బక్కర్ సిద్ధిఖ్, గుంపు భానుప్రకాష్‌కు సన్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రశాంత్ నగర్ నందు గల జ్ఞానోదయ పాఠశాల సెంట్రల్ హాలులో ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో ఇరువురు నిస్వార్థ ప్రజా సేవకులకు ఆదివారం అభినందనపూర్వక పురస్కా రాలు అందించి ఘనంగా సన్మానించారు.సభ నిర్వహణ గావించిన ప్రఖ్యాత రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి సన్మానితులను సభికులకు పరిచయం చేస్తూ మదనపల్లెకే కాక రాష్ట్రవ్యాప్తంగా మరియు దేశ వ్యాప్తంగా తమ బృందాలతో, తమ నెట్వర్క్ తో వివిధ రకాల విశిష్ట సేవలను నిస్వార్థంగా అందిస్తున్న "హెల్పింగ్ మైండ్స్" ఫౌండర్ అబూబక్కర్ సిద్దిక్ మరియు "వివేకానంద ఆశయం ఫౌండేషన్" ఫౌండర్ గుంపు భాను ప్రకాష్ సేవలను గూర్చి వివరిం చారు. డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు సేవకులిద్దరూ నిస్వార్థంగా,ఏ ప్రతి ఫలం ఆశించకుండా బ్లడ్ క్యాంపులు నిర్వర్తించడం అభినందనీయ మన్నారు. ముఖ్య అతిథి కామ కోటి ప్రసాద్‌రావు చిన్న వయసులోనే అంకిత భావంతో సమాజ సేవకులంద చేస్తున్న ఇరువురితో తమ అనుబంధాన్ని వివరించారు. గుంపు భాను ప్రకాష్, అబూబక్కర్ సిద్దిక్ తాము ఆ మార్గాలను ఎంచుకొన దానికి, ముందుకు సాగడానికి కారణాలను సోదాహరణంగా వివరిస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ భవాని ప్రసాద్,ప్రభుత్వ లైబ్రేరియన్ వసంత కుమారి, ప్రొఫెసర్ జ్ఞాని చంద్రశేఖర్ శర్మ,డిప్యూటీ జైలర్ లక్ష్మీనారాయణ, మల్లికార్జున, పండిత వాసా కృష్ణమూర్తి, ఎన్.మునిగోపాలకృష్ణ, వి.ఎం.నాగరాజు, కావ్య రామచంద్రారెడ్డి,కురబి వెంకట రమణ, ఎన్.శ్రీనివాసులునాయుడు, శ్రీధర్ ప్రసంగించారు.

# అతిసార వ్యాధిని నిరోధించాలి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రోజు రోజుకు ఎక్కువో తున్న అతిసార వ్యాధిని నిరోధించాలని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరు లతో మాట్లా డుతూ ఆసుపత్రి లన్ని అతిసార వ్యాధి గ్రస్తులతో కిటకిట లాడుతున్నా యని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో నలుగురు చని పోయా రన్నారు. 40 మంది చికిత్స పొందుతున్నారన్నారు. త్రాగునీరు కాలు ష్యమే అతిసారకు కారణమన్నారు. త్రాగునీటి పైపులు లీకేజీ కావడం, పారిశు ధ్యాన్ని పట్టించుకోక పోవడం ప్రధాన కారణాలన్నారు. ప్రభుత్వం సురక్షితమైన తాగునీటి సరఫరాపై శ్రద్ధ వహించాలని కోరారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, సెలైన్ బాటిళ్ల కొరత లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.

# నేనున్నాను...అధైర్యపడవద్దు

## వైసిపి నాయకులు, కార్యకర్తలకు మాజీ సీఎం భరోసా



పులివెందుల మేజర్ న్యూస్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా రెండవ రోజు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసేందుకు పులివెందుల నియోజకవర్గం వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా నేనున్నాను ఎవరు అధైర్పడవద్దు అని అంటూ ప్రతి నాయకుడిని కార్యకర్తను అక్కున చేర్చుకుని భరోసా కల్పిస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందులలో జగన్మోహన్ రెడ్డిని జిల్లావ్యాప్తంగా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి కార్య కర్తలు నాయకులు కలిసేందుకు వచ్చిన జనసమూహాన్ని పోలీసుల పర్యవేక్షణ లో ఏర్పాటు చేసిన బార్ గేట్ల ద్వారా కొంత కొంత మందిగా జన సమూ హాన్ని పంపిస్తూ చర్యలు చేపట్టారు. అనంతరం జగన్మోహన్ రెడ్డిని కలిసి నాయకులతో కార్యకర్తలతో పలు రాజకీయ అంశాలను ముున్ముందు చేపట్టబోయే కార్యచరణ విషయాలపై ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలక రించి, చేపట్టబోయే విధివిధానాలను ప్రతి ఒక్కరికి తెలియపరుస్తానని తెలియజేస్తూ ఎవరు అధైర్పడవద్దు అని కార్యకర్తల లో ధైర్యాన్ని నింపుతూ భరోసా కల్పించారు. జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాజకీయ కక్షలు, పాలకుల స్వార్థంతో అధికారులను బలిచేయకండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ హితవు

మదనపల్లె,మేజర్ న్యూస్ : పాలకుల స్వార్థ రాజకీయాల కోసం రాజకీయ కక్షలతో ఎలాంటి సంబంధం లేకుండా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పోలీసు శాఖ ఇతర శాఖల అధికారులు ఇతర ఉద్యోగులపై రాజకీయ రంగు పులుముతూ పైస్థాయి అధికారుల సూచనలు మేరకు పనిచేసిన క్రింది స్థాయి అధికారులు, ఉద్యోగులపై కక్ష సాధింపులకు పాల్పడటం పాలకులు మానుకోవా లని, అధికారులు వారి ఉన్న అధికారాల మేరకు రాజ్యాంగ బద్దంగా పనిచేయడానికి పాలకులు అడ్డుపడటం మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు ఇతర ఉద్యోగులు రాజ్యాంగ బద్దంగా వారికి ఉన్న అధికారాల మేరకు పనిచేయాలని స్వార్ధ రాజకీయ నాయకుల మాటలు విని పనిచేసి స్వార్థ రాజకీయాలలో బలి పశువులు కాకుండా ఉండాలని కోరారు.గతంలో అధికార పార్టీ నాయకుల మాటలు వినలేదని నీతి నిజాయితీగా పనిచేస్తున్న అధికారులను బలవంతంగా బదిలీలు చేయడం, వారిని మానసికంగా ఇబ్బంది పెట్టడం వంటి చర్యలకు పాలకులు పాల్పడ్డారని తెలిపారు. నీతి నిజాయితీగా రాజ్యాంగ బద్దంగా పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు ఏఐటీయూసీ ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# వాసవి క్లబ్,వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

## శస్త్రచికిత్సలకు 30 మంది ఎంపిక

రామసముద్రం,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి వాసవి, వాసవి వనిత క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి అరబిందో కంటి ఆసుపత్రి సౌజన్యంతో రామసముద్రం మండలం,చెంబకూరులో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి,వాసవి వనిత క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుండి 150 మంది ప్రజలు తరలివచ్చారన్నారు.వారందరికీ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 30 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారన్నారు. శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిని మంగళవారం చెంబ కూరు నుండి ప్రత్యేక వాహనంలో తిరుపతి అరబిందో ఆసుపత్రికి తీసుకొని వెళ్లి, శస్త్ర చికిత్సలు నిర్వహించిన అనంతరం తిరిగి బుధవారం క్షేమంగా వారి స్వస్థలాలకు చేరుస్తారన్నారు. కంటి వైద్య శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన అరబిందో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మదనపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులు అక్కిశెట్టి శ్రీనాథ్, సెక్రటరీ కొనగంటి అమరనాథ్, కోశాధికారి లక్ష్మీ దీపక్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు ఏ.జ్యోతి, సెక్రటరీ జయ శ్రీ,ట్రెజరర్ భానురేఖ, డిస్ట్రిక్ట్ ఫూల్ లెవన్ ఏ సెక్రటరీ పులిరాజ్ ఆనంద్,గజ్జల సుబ్రహ్మ ణ్యం,డాక్టర్ పి.కే.అనిల్, నాగరాజ గుప్తా, చిత్తలూరి శ్రీరాములు, చంద్రశేఖర్, రాచపల్లి రాజేష్, రేఖ, అడ్వకేట్ ప్రసాద్,అషిత్ మదనపల్లె వాసవి, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరులై పారుతున్న మద్యం

## పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



తొండూరు మేజర్ న్యూస్ పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీ కొకటి వెలుస్తున్నాయి మద్యం విక్రతలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో తొండూరు మండల పరిధి లోని గ్రామాలలో బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారుతుంది అధికారులు చెబుతున్న, అవి లెక్కల వారికి పరిమితం అవుతున్నాయి బెల్ట్ షాపు నిర్వాహ కులకు హద్దు లేకుండా పోతుంది దీంతో వారి వ్యాపారం మూడు క్వాటర్లు ఆరు బీర్లుగా కొనసాగుతుంది మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో ఒకటి నుంచి రెండు బెల్ట్ షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల సమయం లేకుండా తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుంది గ్రామంలోని కూలి పనులు చేసుకుని నిరుపేదలు బెల్టు షాపుకు అలవాటు పడి కూలి పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామంలో మద్యం మత్తులో ఉంటున్నారు పట్టణ ప్రాం తాల నుంచి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్ పై ఎంఆర్ పీ రేటు కంటే 20 నుంచి 50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్య పాలవడంతోపాటు కుటుంబాలు అప్పుల కోరల్లో చిక్కుకోవడం గొడవలు వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి చేసిన కష్టమంతా తాగుడికి ధారపోస్తున్నారు ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లర్లు గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పద్మావతి విశ్వవిద్యాలయానికి ఐటీ సేవలు అందించనున్న వైవియూ



కడప వైవీయూ మేజర్ న్యూస్ యోగివేమన విశ్వవిద్యాలయం తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం మధ్య పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. యోగివేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. వైపి వెంకట సుబ్బయ్య సుబ్బయ్య, ఐటి సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ తుమ్మలకుంట శివ, శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ డి. భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజినిలు ఎం ఓ యు పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ భారతి మాటా ్డుతూ వైవియుతో అనేక సాంకేతిక పరమైన ప్రయోజనాలు పొందేందుకు ఒప్పందం చేసుకున్నామన్నారు. సీఏఎస్ ప్రమోషన్స్ (అసిస్టెంట్లు అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతి)కి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ దగ్గర నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు సాంకేతికతను వినియోగించి తొలి విశ్వవిద్యాలయంగా వైవీయూ ఉండడంతో ఎంఓయు కుదుర్చుకున్నట్లు వీసి వెల్లడించారు. వై వి యు ఐ టి హబ్ సేవలను పొందనున్నామని తెలిపారు. తద్వారా సిఏఎస్ ప్రక్రియ త్వరితగతిన పూర్తవు తుందని ఆకాంక్షించారు. వైవియూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ వైవియు ఐటి హబ్ అందించే సేవల ద్వారా ఆర్థిక ప్రయోజనం విశ్వవిద్యాలయానికి సమకూరిందన్నారు. ఐటీ హబ్ డైరెక్టర్ తుమ్మలకుంట శివ మాట్లాడుతూ ఎంఓయూకు 3ఏళ్ల కాల పరిమితి ఉంటుందన్నారు. రెండు విద్యాలయాల మధ్య సాంకేతికపరమైన సహాయ సహకారాలు అందుతాయన్నారు.

# ఐ టిడిపి నాయకులు సమన్వయంతో పని చేయాలి

రామసముద్రం మేజర్ న్యూస్ మండల,నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలోని టిడిపి నాయకులు అందరూ ఒకరికొకరు సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని రాజంపేట పార్లమెంటు టిడిపి నాయకులు సుబ్రమణ్యం రాజు పేర్కొన్నారు. రామసముద్రం లోని ఐ టిడిపి నాయకులు అశోక్, శ్రీనాథ్‌ను ఆదివారం సుబ్రమణ్యం రాజు కలిసి మండల టిడిపి గణాంకాలను గుర్చి చర్చించారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తలు, పార్టీలో ఐటిడిపి ప్రాముఖ్యం గుర్చి సభ్యులకు వివరించారు. అనంతరం మండలపార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ గౌడును మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఐ టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కుమార్,మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, యూనిట్ ఇంచార్జి సుధాకర్, పంచాయతీ అధ్యక్షుడు ఆనంద్, మైనారిటీ నాయకులు ఒంటెల అల్తాఫ్ ,సోమశేఖర్, రమేష్ రెడ్డి,చంద్ర పాల్గొన్నారు.

# అలరించిన నృత్య ప్రదర్శన



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ వైయస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్, పులివెందుల లో ఆదివారం సాయంత్రం డ్యాన్స్ మాస్టర్ కిషోర్, యువరాజ డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాల వివరాలు పత్రికాముఖంగా తెలియజేస్తూ మహా గణపతిమ్ మనసా స్మరామి అంటూ సాగే ఈ పాటతో మొదలైనా అందం చూడు బావయ్యో..., అందమైన ప్రేమరాణి చెయ్యి తగిలితే, సొమ్మసిల్లి పోతున్నవే ఓ సిన్నా రాములమ్మ..., నా కళ్లు చెబు తున్నాయి నిన్ను ప్రేమించాననీ తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ కిషోర్, పరిపాలనా అధికారి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటుబుక్స్ గొడుగులు పంపిణీ



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని కాలినిలలో ఉన్న పేద విద్యార్థులకు కమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు గ్రేటర్ వాసవి క్లబ్ సేవా ఆధ్వర్యంలో పేద విద్యార్థుల పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించామనీ గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బచ్చు వెంకట సుబ్రహ్మణ్యం గాజులపల్లి చంద్రశేఖర్ గుప్తా తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు బడికి వెళ్లి చదువుకోవాలని ఉద్దేశంతోనే గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు, నగర పంచాయతీ పరిధిలోని చదువుకుం టున్న పిల్లలకు నోట్ బుక్స్, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కొంతమందికి గుడుగులు పంపిణీ చేశామన్నారు, చిన్న పిల్లలను పనుల్లో పెట్టుకోకుండా తోచిన కాడికి సహాయం చేసి బడికి పంపించే విధానాన్ని అందరూ అలవర్చుకోవాలన్నారు, అనంతరం ప్రజలకు సేవ చేస్తున్న పోలీసు వాళ్ళను గౌరవించడం సన్మానం చేయడం, వృద్ధులకు చేతి కర్రలు ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ కన్యక పరమేశ్వరి దేవస్థానానికి వాటర్ ట్యాంకులు అందజేశారు. పేదలకు సేవా కార్యక్రమం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ సుధాకర్‌బాబు, రెడ్డి సురేష్, కామిశెట్టి కళ్యాణ చక్రవర్తి, రజిని, శీను, జనార్ధన్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

# ఇంటింటికీ మళ్ళీచంద్రన్న సంక్షేమ పథకాలు

## టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టనుశ్రీ సూపర్ సిక్స్ పథకాలు జనంలో ప్రజాదారణతో మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ అన్నారు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని చెప్పారు మహిళలు జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల లో చార్జీలు లేకుండానే తిరిగొచ్చిన చెప్పారు నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, వికలాం గులకు నెలకు 6000 అవ్వ తాతలకు ఒంటరి మహిళలకు 4000 రూపాయలు పింఛను పథకాలు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ అల్లాబకాష్ అమాన్ సయ్యద్ వలి పాల్గొన్నారు

# లక్ష్మీనరసమ్మకు న్యాయం జరిగేనా?

మొదటిపేజీ తరువాయి

వచ్చిన గొడవ అని ఆమె సొంత ఊరు కూడా వదిలి రాజంపేటలో కాపురం ఉంటుంది. అయితే గత రెండు నెలల క్రితం ఆమెను ఆమె సమీప బంధువులు అయినా వ్యక్తుల ప్రోత్సాహంతో కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి నాలుగు రోజులపాటు మదనపల్లి, రాయచోటి తదితర ప్రాంతాలలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టి నాలుగు రోజుల తర్వాత తన దగ్గర ఉన్న వస్తువులను లాక్కొని, తనను కొట్టి తన చేత ఖాళీ బాండ్లపై సంతకాలు పెట్టించుకున్నారని మీడియా ముఖంగా తెలియజేసింది. అదే విషయాన్ని మన్నూరు పోలీసులకు కూడా తెలియజేసింది. అయితే లక్ష్మీనరసమ్మ కిడ్నాప్ అయిన రోజునే కువైట్ లో ఉన్న ఆమె కుమారుడు ఆన్లైన్ ద్వారా పోలీసులకు తన తల్లి కనబడటం లేదని ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై మిస్సింగ్ కేసుగా మన్నూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే నాలుగు రోజుల తర్వాత లక్ష్మీనరసమ్మను కిడ్నాపర్లు రాయచోటిలో వదిలేయడం, అక్కడి నుండి ఆమె ఎలాగోలా రాజంపేటకు వచ్చి తనను కిడ్నాప్ చేశారని, తమ కోడలు వారి బంధువులు ఈ కిడ్నాప్ లో భాగస్వాములు అయ్యారని నెత్తి నోరు బాదుకున్న మిస్సింగ్ కేసును కిడ్నాప్ కేసుగా మాత్రం పోలీసులు మార్చలేదు. దీనికి తోడు లక్ష్మీనరసమ్మ తమ చెల్లెలు ఇంటికి వెళ్లిందని చెప్పిందని అప్పటి పోలీస్ అధికారులు మీడియా సోదరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే లక్ష్మీనరసమ్మకు అసలు చెల్లిలే లేదు. మరి ఒక వృద్ధురాలు తనను కిడ్నాప్ చేసి తన ఆస్తి కాజేసేందుకు, చంపేందుకు ప్రయత్నిస్తున్నారని మీడియా ముఖంగా గగ్గోలు పెడుతున్న పోలీసులు ఆమె ఫిర్యాదు పై స్పందించి అవతల వారిని ఎందుకు విచారించలేదు అన్నది ఎవరికి అంతు పట్టకుండా ఉంది. దీనికి తోడు లక్ష్మీనరసమ్మని మన్నూరు నుంచి ఎక్కడికైనా వెళ్లిపోవాలని ఉచిత సలహాలు ఇస్తుండడం చూస్తుంటే మరి ఒక వృద్ధురాలికి న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధురాలినీ కిడ్నాప్ చేసిన విషయం చుట్టుపక్కల వారు చెబుతున్న వారి నోరు మూయించేలా కొందరు వ్యవహరిస్తున్నారని, అసలు ఈ కేసు పై బాధితురాలికి న్యాయం జరగకుండా ఎందుకు ఉండి నడిపిస్తున్నది ఎవరా అని పలువురు చర్చించుకుంటున్నారు.

**కాంప్రమైజ్ కావాలంటూ బాధితురాలి పై ఒత్తిడి**

తనను కిడ్నాప్ చేసి వేధించి తన ఆస్తులు రాయించుకున్నారు, తన వస్తువులు కాజేశారు, గతంలో మన్నూరులోని తన ఇంటి వద్ద తనపై దాడి చేశారని బాధితురాలు లక్ష్మీనరసమ్మ నెత్తి నోరు బాదుకుంటుంటే ఎలాగో న్యాయం జరగలేదని, తన బతుకు ఇంతేలే అని గుట్టుగా ఇంట్లో ఉంటున్న వృద్ధురాలికి కొందరు వ్యక్తులు తాము పోలీసులమని నీ కొడుకుని కువైట్ నుంచి రప్పించమని, కోడలితో కాంప్రమైజ్ అయ్యి ఆస్తి రాయించాలని చెబుతుండడం, పదేపదే తప్పు చేసిన వారిని ఒక్క మాట కూడా మాట్లాడకుండా, బాధితురాలి ఇంటి వద్దకు వెళ్లి ఉచిత సలహాలు ఇవ్వడం చూస్తుంటే మరి ఆ వ్యక్తులకు, అధికారులకు ఈ కేసులో కాంప్రమైజ్ చేయాలన్న ఉత్సాహం అంతలా ఎందుకు ఉందో అర్థం కాని ప్రశ్నగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలని నయానో భయానో భయపెట్టి కేసును రాజీ చేసి కువైట్ లో ఉన్న కొడుకుని ఇంటికి రప్పించి వేధించాలని చూస్తున్నారని, అందుకే తమపై వేధింపులు ఎక్కువయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి న్యాయం చేయాల్సిన వారు ఎందుకు నిమ్మకు నీరెత్తిన వారిలా వ్యవహరిస్తున్నారో, వారి వెనుక నడిపిస్తున్నది ఎవరో బాధితులకు అర్థమైనా సామాన్యులు కావడం, స్థానికంగా తమకు ఎవరు అండగా లేకపోవడంతో తాము న్యాయానికి నోచుకోలేమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ కిడ్నాప్ కేసు పై దృష్టి సారించి సదరు వృద్ధ బాధితురాలికి న్యాయం చేసి, ఆమెకు సరైన రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

**వెనకుండి నడిపిస్తున్నది ఎవరు?**

ఈ వృద్ధురాలి కిడ్నాప్ కేసులో వెనకుండి నడిపిస్తున్నది ఎవరా అని పలువురు చర్చించుకుంటున్నారు. కిడ్నాప్ చేసిన నమోదు చేయకుండా పోలీసులను మేనేజ్ చేస్తున్నది ఎవరా అని, గతంలో కూడా అన్నమయ్య జిల్లా ఎస్పీ స్పందనలో వృద్ధురాలు తమపై దాడి చేశారని ఫిర్యాదు చేసిన అప్పుడు కూడా రాజంపేటలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, ఇప్పుడు తన కిడ్నాప్ చేశారని చెబుతున్న కేసు నమోదు చేయకపోవడం చూస్తుంటే మరి ఇక్కడి పోలీసులను ఎవరు కేసు నమోదు కాకుండా, చర్యలు తీసుకోకుండా వెనకుండి నడిపిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. మరి చూడాలి సామాన్యులకు న్యాయం జరిగేనో లేక వృద్ధురాలికి వేధింపులు కొనసాగెనో

## చిత్తు కాగితాలు మాటున చితికి పోతున్న చిన్నారుల బాల్యం


కొర్లకుంట క్రాస్ వద్ద ప్లాస్టిక్ ఏరుతున్న చిన్నారులు.

ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్నారుల జీవితాలు బాల్యంలోనే చితికి పోకూడదని బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్లి చదువుకోవాలని బడి బాట నేను బడికి పోతా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ నిరుపేదలుగా ఉన్న సంచార జీవుల పిల్లల బాల్యం మాత్రం చిత్తు కాగితాల మాటన సంచార జీవులుగా భిక్షాటన చేసే వారిగా చిన్నారులు ఇలా బహిరంగ ప్రదేశాలలో చిత్తుకాధితలేరుకోవడం భిక్షాటన చేయడం ఎంతోమంది మనసులోని కలచి వేస్తుందని పూట గడవడం కోసం తమ పిల్లల దగ్గర చిత్తు కాగితాలు ప్లాస్టిక్ ఏరించడం బిక్షాటనకు ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకత వివరించి సంబంధిత అధికారులు చిన్నారులను బడిలో చేర్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆటో ఢీకొని గాయపడ్డ విద్యార్థి మృతి



మదనపల్లె క్రైమ్, మేజర్ న్యూస్ : ఆటో ఢీకొని గాపడిన ఫార్మసి విద్యార్థి మృతి చెందినట్లు మదనపల్లె తాలూకా సీఐ శేఖర్ ఆదివారం తెలిపారు. సీఐ కథనం మేరకు.. పట్టణంలోని మోతీ నగర్ కు చెందిన రిజ్వాన్ కుమారుడు అస్రఫ్ మండలంలోని సీటీఎం లోని ఓ ఫార్మసీ కళాశాలలో చదువు తున్నాడు. శుక్రవారం సాయంత్రం కళాశాల వదలగానే బైకులో ఇంటికి వస్తుండగా మార్గ మధ్యంలోని సిటిఎం క్రాసు వద్ద బైకును ఆటో ఢీకొనడం తెలిసిందే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని కుటుంబీకులు మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించి అక్కడి నుంచి వెంటనే మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. అక్కడి ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ అస్రఫ్ మృతి చెందాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## దివ్యాంగులకు దుప్పట్లు వితరణ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం లోని అనిబి సెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆల్ ఆఫ్ దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ , బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చలపతిరావు చేతుల మీదుగా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఐటి సెల్ కన్వీనర్ డాక్టర్ ఇస్కా సునీల్ కుమార్ జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే మంచి మనస్తత్వం, పగలు రాత్రి అనే తేడా లేకుండా ఏ టైములో ఫోన్ చేసినా, ఎంత టెన్షన్ లో ఉన్నా నవ్వుతూ మాట్లాడే గొప్ప స్వభావం కలిగిన వ్యక్తి అని తెలిపారు. దివ్యాంగులు కూడా తన సహాయ సహకారాలు అందించాలని ఆల్ ఆఫ్ దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, సంఘం తరఫున తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాగల రమణయ్య, దివ్యాంగ వాలంటీర్లు, బావమ్మ శైలజ, యధార్థుడు, కొండమ్మ , రసీదు, సావిత్రి నరేష్, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## మా ఇష్టం ఎంతైనాలి వసూలు చేస్తాం..!

మొదటిపేజీ తరువాయి

దోపిడీకి తెరలేపారు.దీనివల్ల తల్లిదండ్రులపై విపరీతమైన భారం పడుతుంది ఇటీవల పట్టణంలోని సిద్ధవటం రోడ్డులోని ఒక ప్రముఖ స్కూలు ప్రిన్సిపల్ చేతివాటం చూపి సుమారు 15 లక్షల రూపాయలు విద్యార్థులు నుంచి వసూలు చేసిన ఫీజులను విద్యార్థుల పాఠ్యపుస్తకాలు అమ్మిన సొమ్మును తన చేతివాటం చూపించడం సుమారు 15 లక్షల రూపాయలు మేర స్కూలు యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులకు బురిడీ కొట్టించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. అధిక ఫీజులతో పాటు పుస్తకాల భారం అదనం ఈ విషయంపై విద్యాశాఖ అధికారులుగానీ,విద్యాశాఖకు సంబంధించిన వ్యక్తులు గానీ ఎవరూ కూడా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ప్రైవేటు విద్యా సంస్థల యాజమన్యాలు ఇష్టమొచ్చినట్లు దండుకుంటున్నారు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు మాకేమీ తెలియదన్నట్లు చోద్యం చూస్తున్నారు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్లు తెరిచి ప్రైవేటు విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలని,లేకపోతే సంబంధిత అధికారుల మీద ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తల్లిదం డ్రులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అధిక ఫీజులను కట్టడి చేస్తారో,లేదో వేచిచూడాలి.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యాయత్నం



నిమ్మనపల్లె మేజర్‌న్యూస్ :కుటుంబ కలహాలతో ఓ వివాహిత పురుగుమందు తాగి ఆదివారం ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపారు. ఘటనపై నిమ్మనపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నిమ్మనపల్లె మండలం, చౌకిల్లవారి పల్లెకు చెందిన నూర్ అహమ్మద్ భార్య షబర్(35) తన భర్తతో గొడవపడి తీవ్ర మనస్థాపం చెందింది. దీంతో ఆమె ఆవులకు కొట్టడానికి తెచ్చి ఇంట్లో ఉంచిన పిడుదుల మందు తాగింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని 108లో చికిత్స కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం కూల్చడం కక్ష సాధింపు చర్య

**వైకాపా యువనాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి**



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని టిడిపి ప్రభుత్వం కూల్చడం చట్ట విరుద్ధమని వైయస్సార్ సిపి బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కరకట్ట మీద కట్టడాలు చట్ట వ్యతిరేకమని, వర్షం వస్తే నీళ్లు వచ్చి ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని జగనన్న ప్రభుత్వంలో అప్పటి అక్రమ కట్టడాన్ని కూల్చడం చట్టబద్ధమన్నారు. తాడేపల్లి లోని వైయస్సార్ సీపీ కార్యాలయం కోర్టు ప్రోసిడింగ్స్ లో ఉండగా కూల్చడం చట్టవిరుద్ధమని తెలిపారు .ఇది ముమ్మాటికీ కక్ష సాధింపు చర్య అని న్యాయ వ్యవస్థ మీద గౌరవం లేకుండా దుంహంకార చర్య అని దీనికి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి20 రోజులు గడువకుండానే, సంక్షేమం అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు.

# రాజకీయం ముఖ్యం కాదు... ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

## లివర్ వ్యాధిగ్రస్తునికి సాయం అందజేసిన ముక్కా వరలక్ష్మి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కే ఎస్ అగ్రహారం గ్రామంలో దళితవాడకు చెందిన మోడపోతుల నరసింహులు గత కొన్ని సంవత్సరాలుగా లివర్ వ్యాధితో బాధపడుతూ నరకయాతన అనుభ విస్తున్నాడు ఆ కుటుంబం ఆర్థికంగా పూర్తిగా చితికిపోయింది సొంత డబ్బును ఖర్చు పెట్టుకుని అనేక హాస్పిటల్స్ తిరిగినప్పటికీ అతని పరిస్థితి బాగా కాలేకపోవడం వల్ల చేసేది ఏమీ లేక హాస్పిటల్కు వెళ్లి చూపించుకునే స్థోమత లేక ఇంటి దగ్గరనే కాలం గడుపుతున్నాడు ఎంతోమంది దాతలు తమకు సంబంధించిన సహాయం అందించినప్పటికీ అవి అతనికి కొద్ది వరకు ఉపయోగ పడ్డాయి నియోజకవర్గంలో పేద ప్రజలు కష్టాలలో ఉన్నారు అంటే అక్కడ రూపానంద రెడ్డి ఫౌండేషన్ ముందుండి సహాయం చేస్తూ ఉంది అనేకమంది అనాథలకు ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఎందరికో సహాయం చేయడం జరిగింది. ఆ కోవలోనే ఆయనకు కూడా 40 వేల రూపాయలు సహాయం అందించారు. కానీ ఫలితాలు వెలువడిన తర్వాత కూడా వారి కుటుంబము మోదాపోతుల నరసింహులు గురించి వివరాలు తెలుసుకుని తిరిగి అదే కుటుంబానికి తన కుమారులను పంపించి మరలా వైద్య ఖర్చులు నిమిత్తం 30 వేల రూపాయల సహాయం చేయడమే కాకుండా అతని ఆరోగ్య పరిస్థితిపై పూర్తిగా తమ బాధ్యత తీసుకుంటామని తెలియ జేశారు. తండ్రి ఆశయాలను రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవలందిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా యువతను ప్రోత్సాహపరుస్తూ అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్న ఆయన తనయులు సాయి వికాస్ రెడ్డి ,విశాల్ రెడ్డి అగ్రహారంలోని నరసింహులు కుటుంబం దగ్గరికి వెళ్లి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంచితనం, నిజాయితీ, సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గపు యువ నాయకుడు రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ కె ఎస్ అగ్రహారం మాజీ సర్పంచ్ పెంచల్ రెడ్డి చేతిపట్టు మురళి గంధం శెట్టి వెంకటేష్ చేతి పట్టుపున్నారెడ్డి చేతి పట్టు పవన్ పాల్గొన్నారు

# ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన ఎమ్మెల్యే జహా



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ని మదనపల్లి శాసన సభ్యులు మహమ్మద్ షాజ హాన్ బాషా ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించి నూతన ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా షాజహాన్బాషా మాట్లా డుతూ ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ఎంతో హుందాతనం కలిగిన నాయకు డన్నారు.ఆయన చురుకుతనం ఏపీ అభివృద్ధికి దోహదపడు తుందన్నారు. మదనపల్లి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహాయ, సహకా రాలు అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. పవన్ కళ్యాణ్తో కలిసి అసెంబ్లీలో కూర్చోవడం గర్వంగా ఉందని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ నేతృత్వంలో ఏపీ తిరుగులేని శక్తిగా తయారవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జహాతో పాటు జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నాసేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యురాలు దారం అనిత ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# దేశభక్తుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ అఖండ భారతావని స్థాపన కోసం నిస్వార్థంగా కృషిచేసి బలిదానం కాబడిన దేశభక్తుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ ని బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి తెలిపారు స్థానిక శ్రీ విద్యాధరిస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ జూన్ 23న బలిదాన్ దివాస్ కార్యక్రమం శ్యాంప్రసాద్ సంస్మరణ దినంగా జరుపబడుతుందని తెలిపారు. భారతీయ జన సంఘ స్థాపన చేసి కాశ్మీర్ భారత్లో అంతర్భాగామని నినాదించి నెహ్రూతో విభేదించి ఒకే దేశం ఒకే జెండా ఒకే విధానం" అనే విధానంతో ఖండ భారతావనిని అఖండ భారతావనిగా రూపుదిద్దు కోవడంలో అవిరళ కృషి చేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. కార్యక్రమంలో భాను ప్రకాష్ శ్రీరాములు, వై నవీన్ ,మురళి లక్ష్మయ్య ,రాజశేఖర్, విష్ణు, శ్రీకాంత్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులకు జులై నుండి క్రీడా పాఠశాల



కమలాపురం మేజర్ న్యూస్ జులై నుంచి క్రీడా పాఠశాల (క్రీడలలో మెలుకువలు నేర్పించడ0) అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎల్.ఏ.సునీల్ తెలిపారు తెలిపారు ఆదివారం ఆయన మాట్లా డుతూ జూలై 1వ తేదీ నుంచి 4వ తరగతి నుంచి చదువుతున్న విద్యార్థులకు కమలాపురం నగర పంచాయతీ లోని సిఎస్ఐ టౌన్ చర్చ్ గ్రౌండ్ నందు క్రీడలలో మెలుకువలు నేర్పిస్తామన్నారు ఇందులో నాలుగవ తరగతి చదువు చున్న బాల బాలికలకు క్రీడా పాఠశాలలో చేరాలి అనుకునే వారికి ఉచితంగా తగు మెలుకువలు నేర్పించబడతాయని ఆయన తెలిపారు. అయితే గతంలో పి ఈ టి సునీల్ ఆధ్వర్యంలో మేలుకవులు తెలుసుకున్న విద్యార్థినీ విద్యార్థులు దాదాపు పది మంది విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్కు ఎంపిక కావడం జరిగిందని ఆయన తెలిపారు.ఇతర వివరాలకు సునీల్ (పిఈటి) 9849720930, సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు.

# మంత్రి లోకేష్ని కలిసిన సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ని ఆదివారం ఆయన ఛాంబరులో గ్రామ, వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియ చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మాట్లా డుతూ లోకేష్ దృష్టికి గ్రామ, వార్డ్ సచివాలయం ఉద్యోగుల సమస్య లను తీసుకెళ్లామన్నారు. సచివాలయం ఉద్యోగులకు నోసినల్ ఇంక్రిమెంట్స్, ప్రొమేషన్ ఛానల్ ఏర్పాటు,జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఇవ్వాలని, మూడుసార్లు బయోమెట్రిక్ విధానాన్ని సవరించాలని, సమస్యలపై గురించి వివరించామన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. దీనిపై లోకేష్ బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నూతన ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

# తొగటవీర క్షత్రియులు అన్ని రంగాల్లో రాణించాలి

## కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్



కడప సిటి మేజర్ న్యూస్: ప్రోత్సాహక పురస్కారాల ప్రదానో త్సవంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తొగటవీర క్షత్రియులు అన్ని రంగాల్లో రాణించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆదివారం ప్రెస్ క్లబ్ తోగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లాలో తొగటవీర క్షత్రియుల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధిం చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులతో పాటు మెడల్స్, సర్టిఫికెట్, క్యాష్ అందజేశారు. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన రంగంలో ఉన్న తొగటవీర క్షత్రియ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం అభినంద నీయమని చెప్పారు. కార్యక్రమంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమ ణ్యం, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు సంగీనాథం ఆంజనేయులు, సిఆర్ఐ పెద్దసుబ్బరాయుడు, శివ ఆంజనేయులు, బాల చౌడన్న, రమేష్బాబు, వెంకటరమణ, ఉపాధ్యక్షులు సూరిబాబు, వెంకట స్వామి, కార్యవర్గ సభ్యులు సుంకర శివశంకర్, టేకూరి పుష్పాంగద, వాగేష్, రంగనాయకులు, వెంకటస్వామి, కృష్ణయ్య, సుబ్బరాయుడు, వెంకటసుబ్బన్న, ఉత్తన్న, పుల్లయ్య, సుబ్బ రామ య్య, పుల్లయ్య, సురేంద్ర ఉమ్మడి కడప జిల్లా విద్యార్థులు తల్లిదండ్రులు సంఘాల నాయకులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# మూతపడిన బీసీ హాస్టల్ తెరవాలి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు మూసివేతకు కారణమవుతున్న హాస్టల్ వార్డెన్ రఘురామ రాజును సస్పెండ్ చేసి చింత కొమ్మదిన్నె మండలంలోని బీసీ వసతి గృహాన్ని తిరిగి ప్రారం భించాలని ఏఐఎస్బి, పిఎస్యు, ఆర్వైఎఫ్ నాయకులు జయవర్ధన్, సుబ్బ రాయుడు, భాస్కర్ కలెక్టర్ను కోరారు. కమలాపురం నియోజకవర్గం లోని చింతకొమ్మ దిన్నె మండలంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని విద్యార్థి యువ జన సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ హాస్టల్ మూసివేతకు కారణమైన హాస్టల్ వార్డెన్ రఘురాం రాజు గతంలో టంగు టూరు, చిలంకూరు, వీరపనేనిపల్లి మండలాలో పనిచేశారని అయన పని చేసిన ఒక్క హాస్టలను అభివృద్ధి చేయకుండా విద్యార్థులు లేరనే సాకు చూపించి గత 15 సంవత్సరాలలో మూడు హాస్టల్స్ మూసివేతకు కారణ మయ్యాడు అని అన్నారు. 2022 23 విద్యా సంవత్సరంలో చింతకొమ్మదిన మండలంలోని హాస్టల్ వార్డెన్గా వీధుల్లో చేరి హాస్టల్లో అభివృద్ధికి కృషి చేయకుండా మూసివేతకు కారణం అయ్యి తన ఉద్యోగాన్ని కాపాడుకోవడం కోసం డిప్యూటేషన్ పై సిద్ధవటం మండలంలోని బీసీ హాస్టల్ లో చేరడం జరిగిందిని తెలిపారు. సిద్ధవటంలో బాధ్యత తీసుకున్నప్పటికి హాస్టల్లో 40 మంది ఉన్న విద్యార్థులు ఇప్పుడు 30 మందే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై పదిరోజులు అవుతున్నా కూడా సక్రమంగా విధులకు హాజరు కాకుండా హాస్టల్ మిసివేయడానికి ప్రయత్నం చేస్తున్న వార్డెన్ రఘురాం రాజన్న సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారికి ఇన్చార్జిలు కేటాయిస్తూ అవినీతికి పాల్పడుతున్న ఏబిసి డబ్ల్యూలపై చర్యలు తీసుకొని మూతబడిన వసతి గృహాలను తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# నాగార్పామ్మకి పూజలు.. బోణాలు, మొక్కులు చెల్లించిన యువకులు



సుండుపల్లె మేజర్ న్యూస్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడంతో తెలుగు దేశం పార్టీ యువకులు అమ్మవారికి ప్రత్యేకంగా మొక్కులు తీర్చుకున్నారు. మండల పరిధిలోని జి రెడ్డివారి పల్లె పంచాయతి కొనంకి వాండ్ల పల్లెకు తెలుగుదేశం పార్టీ యువకులు గ్రామస్థులతో కలిసి తమ గ్రామ సమీపంలోని నాగారాపమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు అర్చనలు అభిషేకాలు చేశారు. విద్యుత్ దీపాలంకరణలతో చాందినీ బండి కట్టి డప్పు వాయిద్యాల, పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ గ్రామంలో నుంచి తెలుగు దేశం పార్టీ పాటల మధ్య డ్యాన్సులు వేస్తూ ఆలయం వరకు గ్రామో త్సవం ఏర్పాటు చేశారు ఆదివారం తెల్లవారు జామున చాందినీ బండితో ఆలయానికి చేరుకుని అమ్మవారికి గజపూల మాలలు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సంద ర్భంగా కోనంకి వాండ్ల పల్లెలో తెలుగుదేశం పార్టీ యువకులు గ్రామస్థులతో పాటు పలువురు తెదేపా నాయకులకు ఆదివారం మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు.

## చెన్నూరులో ఘనంగా శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి



చెన్నూరు,మేజర్‌న్యూస్ : చెన్నూరులో భారతీయ జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను చెన్నూరు మండల బీజేపీ అధ్యక్షులు గాడి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మండల బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు గాడి భాస్కర్ మాట్లాడుతూ 1951లో శ్యాం ప్రకాష్ ముఖర్జీ మొట్టమొదటిగా భారతీయ జన సంఘ్ పార్టీని స్థాపించి హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించి హిందూ,జాతీయ వాదాన్ని సమాజంలోకి తీసుకెళ్లారన్నారు.రాష్ట్రీయ స్వయంసేవ సభ్యుడైన శ్యాం ప్రకాష్ ముఖర్జీ జన సంఘ్ పార్టీని స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన వ్యక్తిగా పేరు పొందారన్నారు.1949లో ఢిల్లీ వ్యతిరేక ఒప్పందానికి కాంగ్రెస్ పార్టీ నుంచి తప్పుకొని 1951లో అక్టోబర్ 21 జన సంఘ్ పార్టీని స్థాపించారన్నారు.ఆ పార్టీ వ్యవస్థాప అధ్యక్షుడిగా మే 23 1953న మరణించే వరకు కొనసాగినారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాదినేని రామసుబ్బయ్య, సరోజమ్మ,రెడ్డి ప్రసాద్,అతికారి రవి,రాజేశ్వర్ రెడ్డి,శివారెడ్డి, శివరాం,రమణ,ముని సుబ్బారెడ్డి, గోదిన గంగాధర్, శ్రీనివాస్ రాజు,సుంకర శ్రీనివాసులు, సుబ్బరాయుడు, నాగన్న, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సేవకు ప్రతి రూపం రోటరీ క్లబ్ సంస్థ**

**రోటరీ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి**




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆదివారం జమ్మలమడుగు పట్టణంలో ఉన్న సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ జమ్మలమడుగు ఆధ్వర్యంలో శాంతి రామ్ కంటి హాస్పిటల్ వైద్య బృందం వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ముందుగా రోటరీ బృందం మరియు వైద్య బృందం సభ్యులు కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా జమ్మలమడుగు, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసి వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించడం మా ధ్యేయం అని తెలిపారు. రోటరీ కార్యదర్శి శివ గణపతి మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మెంబర్ మరియు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవకు ప్రతి రూపం అని తెలిపారు.సేవాదృక్పథముతో ప్రజలకు సేవచేయడమే రోటరీ క్లబ్ ఉద్దేశ్యం అని తెలిపారు.ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు,కరువు కాటకాలు ఏర్పడినప్పుడు ప్రజలకు దగ్గరగా వెళ్లి వారికి సేవ చేసి ఆదుకునే సంస్థ అని తెలిపారు.పచ్చని చెట్లను పెంచడం, గ్రామాలను దత్తతకు తీసుకుని అభివృద్ధి చేయడం రోటరీ సంస్థ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతి రామ్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ నాగార్జున మాట్లాడుతూ రోటరీ సంస్థ ద్వారా కలసి పేద ప్రజలకు ఎలాంటి రూపాయ ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరిక్షలు చేసి తదుపరి ఆపరేషన్ చేసి సేవ చేయడం తమ వంతు అని తెలిపారు. శాంతి రామ్ హాస్పిటల్ వైద్యుడు శేఖర్ పేషంట్లను చూసి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు మరియు పెద్దలు నాగేశ్వర రెడ్డి ,కుండా భాస్కర్,ఓబులరెడ్డి, సంజీవ రాయుడు,శ్రీనివాసులు, మరియు ఇతర సభ్యులు,యన్ సి సి.బృదం విద్యార్థులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్ - ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన మహనీయులు జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామని ,పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు .నేడు భారతదేశంలో కాశ్మీర్ అంతర్భాగంగా ఉందంటే ఆనాడు వారు చేసిన బలిదానం కారణంగానే నేడు కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉందని అన్నారు. ఒక దేశం లో రెండు జెండాలు రెండు ప్రధాన మంత్రులు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదని దేశవ్యాప్తంగా ఉద్యమం చేసి కాశ్మీర్లోనే తన ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడని, వారిని ఆదర్శంగా తీసుకొని అందరూ ముందుకెళ్లాలని తెలిపారు.జాతీయవాద రాజకీయాలతో దేశాన్ని ముందుకు నడిపేందుకు జనసంఘ్ ను స్థాపించి, ఎందరికో మార్గదర్శనం చేసిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆత్మార్పణ దినం సందర్భంగా బిజెపి ఘన నివాళులు అర్పిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ ముత్యం రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, వి.వి.రమణ, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, రాజంపేట పార్లమెంట్ నాయకుడు తోట నగేష్, రైల్వే కోడూరు అసెంబ్లీ కొ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి రాజంపేట మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బిజెపి నాయకులు ఓబులేసు పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జిల్లా పేరులో కడపను చేర్చాలి : సిపిఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : వైయస్సార్ జిల్లా పేరులో కడప చేర్చాలని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా కడప ఏర్పడి 200 సంవత్సరాలైందని 20 సంవత్సరాల క్రితం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దిశతాబ్ది ఉత్సవాల పేరుతో కడప చరిత్ర సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేశారని వారి మరణానంతరం కడప పేరును తొలగించి చరిత్ర ఆనవాళ్లే లేకుండా చేయడం చారిత్రక తప్పిదమని, జిల్లా పేరులో తిరిగి కడపను చర్చి తప్పిదాన్ని సరిదిద్దాలని వారు డిమాండ్ చేశారు. ఒక పరిపాలనా కేంద్రంగా కడపకు 200 ఏండ్ల గుర్తింపు ఉన్నా నిజానికి చరిత్రలో కడప అనే పేరు శతాబ్దాల నుండి ఉనికిలో వుంది. ఇక్కడి ప్రజల విశ్వాసాల ప్రకారం, మెకంజీ కైఫీయత్తుల ప్రకారం కడప అంటే వెంకటేశ్వరుని గడప, ఖచ్చితమైన చారిత్రక ఆధారం ప్రకారం క్రీ. శ. 971 నాటికే 'కడప' ప్రాదేశిక విభాగంగా ఉనికిలో వున్నట్లు వైదుంబ రాజువంశానికి చెందిన భువన త్రినేత్ర అనే రాజు అత్తిరాలలో వేయించిన రాగిశాసనం ద్వారా తెలుస్తోంది. కడపజిల్లా ఒకప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని రాయలసీమలో అతిపెద్ద ప్రాంతం. బళ్ళారి సరిహద్దులనుండి ఇప్పటి అనంతపురం, చిత్తూరు, కర్నూలు, ప్రకాశంజిల్లాల్లో చాలా ప్రాంతాలు ఒకప్పుడు కడపజిల్లాలో భాగమే. ఇక్కడ సకల వెనుకబాటుతనాలతోపాటు గొప్ప దేశీయ సంప్రదాయాలు ఉన్నాయి. నాచన సోమనాథుడు, అల్లసాని పెద్దన, సూరనకవి, ఈశ్వరీదేవిల సాహిత్య వారసత్వముంది. పండిత లోగిళ్ళనుండి ప్రజల ముంగిటికి సాహిత్యాన్ని ప్రవహింపజేసిన తాళ్ళపాక అన్నమయ్య, తేనెపలుకుల పదాల్లో ఆధిపత్య సమాజపు పోకడల్ని నిరసించిన ప్రజాకవి వేమన, బ్రాహ్మణీయ సంస్కృతిని నిలదీసిన వీరబ్రహ్మం ఈ ప్రాంతానికి చెందినవారే. పోతులూరు వీరబ్రహ్మం కాలజ్ఞానం ఈ నెలలోనే ఉందన్నారు. ఈ ప్రాంతం నుండి జాతీయోద్యమంలో తమ సర్వస్వాన్ని త్యాగం చేసినవారున్నారు. ఇవన్నీ 'కడప' అనే మూడక్షరాల పేరుతో ముడిపడివున్నవి, ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ప్రాంతానికి సంబంధించిన వేయి సంవత్సరాలు పైబడిన చరిత్ర, సంస్కృతి, పోరాటాల సారం 'కడప' అన్న అక్షరాల్లో వ్యక్తమవుతుంటుంది. అయితే అధికారులు అధికారిక ప్రకటనలు వైయస్సార్ కడప జిల్లాగా పరిగణిస్తూ రావడం, 2019 లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నూతన జిల్లాల ఏర్పాటులో వైయస్సార్ జిల్లా పేరులో కడప లేకపోవడం పట్ల జిల్లా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు.

# మొరుసుకాపు ఆది పురుషుడు కెంపేగౌడ చిరస్మరణీయుడు

### ఘనంగా 515 కెంపేగౌడ జయంతి వేడుకలు



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : శతాబ్దాల క్రితం బెంగళూరు మహానగర నిర్మాతగా ప్రసిద్ధి చెందిన కెంపే గౌడ అలనాటి విజయనగర సామ్రాజ్య సామంత రాజుగా చరిత్రకెక్కిన కెంపెగౌడ మొరుసు కాపులు(ఒక్కలిగ) వంశీకులకు నేడు ఆరాధ్య దైవంగా నిలిచాడు. ఆ యుగ పురుషుడు కెంపేగౌడ 515వ జన్మదిన వేడుకలు ఆదివారం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట జ్యోతి బస్టాండ్‌లో వైభవంగా మొరుసు కాపులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి తమ ఆరాధ్య దైవమైన కెంపేగౌడకు ఘనంగా నివాళులర్పించారు. కెంపేగౌడ అమర్ రహే, మొరుసు కాపుల ఐక్యత వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. కెంపేగౌడ జన్మదిన సందర్భంగా మొరుసు కాపుల ఐక్యత కు నిదర్శనంగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం బి.కొత్తకోట నగర పంచాయతీలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొరుసు కాపుల నాయకుడు ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, దాదం లోక నాథ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, మొరంపల్లి రమేష్ రెడ్డి మాట్లాడుతూ శతాబ్దాలుగా ఆంధ్ర రాష్ట్రంలో మదనపల్లి, తంబళ్లపల్లె మరియు ఇతర ప్రాంతాలలో వేలాదిగా విస్తరించిన మొరుసు కాపుల సమస్యలపై ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మొరుసు కాపుల సమస్యలపై అవగాహన కలిగిన నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు 2018లో మొరుసు కాపులను బిసి-బి రిజర్వేషన్ కోట కేటాయించి 33 జీవో జారీ చేశారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం మొరుసు కాపుల బిసి-బి రిజర్వేషన్ బుట్ట దాఖలు చేసినట్లు విమర్శించారు. నేడు రాష్ట్రంలో తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడని కావున తంబళ్లపల్లె ప్రాంతంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీల నాయకులు తంబళ్లపల్లి అధికారిక ఇన్‌చార్జిగా ఉన్న దాసరిపల్లి జయ చంద్రారెడ్డి గారి సహకారంతో ఎన్‌డిఏ ప్రభుత్వం దృష్టికి మన రిజర్వేషన్ సమస్యలు తీసుకెళ్లి బిసి రిజర్వేషన్ అమలు అయ్యేందుకు ప్రయత్నించాలని అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకుందామన్నారు. భవిష్యత్తులో మొరుసుకాపు సంఘాన్ని బలోపేతం చేసి రాజకీయ పార్టీలకతీతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించుకుని మొరుసుకాపుల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఐకమత్యంతో ముందుకు కలసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో శీలం వారి పల్లి మాజీ సర్పంచ్ చేలూరి వెంకటరమణ రెడ్డి , చిటికి శివారెడ్డి, తరుగు శివా రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, బూర్లపల్లి మాధవరెడ్డి,ఎక్స్ వైస్ ఎంపీపీ కే నరసింహారెడ్డి, ఉలవవారిపల్లి విశ్వనాథ్ రెడ్డి , నారాయణస్వామి, కెవి సుబ్బారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ శేషారెడ్డి, ఆంజనేయ రెడ్డి , గౌని వారి వెంకటేశ్వర రెడ్డి, బూర్లపల్లి వెంకటరమణారెడ్డి, బూర్లపల్లి సుధాకర్ రెడ్డి , చంద్రారెడ్డి ,ఆనిగాని సతీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆనందరెడ్డి , దేవేందర్ రెడ్డి, కొటాల జయ చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, ఢిల్లీ కృష్ణారెడ్డి, రెడ్డివారి పల్లి భయ్యా రెడ్డి , భాస్కర్ రెడ్డి, మధుకర్ రెడ్డి , చెన్నరాయునిపల్లి మధుకర్ రెడ్డి, శివరాం రెడ్డి, సూరపు రమేష్ రెడ్డి, సీవీ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్ఐసి రంగారెడ్డి, చంద్రమాకులపల్లి మధుకర్ రెడ్డి, చిన్నపరెడ్డి, శేఖర్ రెడ్డి ,రామస్వామి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి ,మనోజ్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం

వల్లూరు మేజర్ న్యూస్ : ఒకరికి ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి మరొకటి లేదని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, సేవ చేయాలని సంకల్పంతో మండల పరిధిలోని బీచువారిపల్లి గ్రామ వాసి అయిన కూన ఈశ్వర్ రెడ్డి ట్రస్ట్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు, అదేవిధంగా కడప నగరంలోని రోడ్ల పైన ఉన్నవారికి ప్రతి ఆదివారం అన్నదానం చేస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరికి సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరొకటి లేదన్నారు, మనుషులకు మనుషులమే సహాయపడాలని అదే దైవానుగ్రహం కలుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మా గోడు జగన్మోహన్ రెడ్డికి వినిపించండి మేడం

### వైయస్ భారతితో పులివెందుల మహిళ కౌన్సిలర్



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా రెండవ రోజు క్యాంపు కార్యాలయంలో వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మహిళ కౌన్సిలర్లు జగన్మోహన్ రెడ్డితో కలసి వారి సమస్యలకు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే కాంట్రాక్టర్లు మాకు డబ్బులు రాలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై స్పందించిన జగన్మోహన్ రెడ్డి పులివెందుల మున్సిపాలిటీకి కొన్ని వేల కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు బాగుపడి ఉంటారని ఆ డబ్బు మొత్తం ఎలా వెళ్ళిందని జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించగా, కౌన్సిలర్లు కేవలం కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరిందని జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి దగ్గరికి వెళ్లి మా గోడును జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయాలని మహిళ కౌన్సిలర్లు ఆమెను కలిసి వారి బాధను వ్యక్తం చేశారు. పులివెందుల మున్సిపాలిటీకి 33 మంది కౌన్సిలర్లు ఉండగా కేవలం ఒక 6 మందికి మాత్రమే లబ్బి చేకూరిందని మిగతా వారంతా చాలా బాధలు పడుతున్నాము, కౌన్సిలర్ గా ఉండి పిల్లల చదువులు కూడా అప్పులు చేసి చదివించుకోలేని పరిస్థితిగా నెలకొనిందని పేరుకు మాత్రమే కౌన్సిలర్ గా మిగిలిపోయామని వారు ఆమె వద్ద బాధను వివరించారు. మాసమస్యలు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేసే విధంగా చూడండి అని ఆమెకు వివరించారు. ఇందుకు స్పందించిన వైయస్ భారతి ఈ సమస్యను జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని మళ్లీ పులివెందులకు జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు మీరు వచ్చి కలవండి మీ సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

### బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్



రాజంపేట, మేజర్‌న్యూస్ : డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ యొక్క పుణ్య తిథి సందర్భంగా దేశమంతటా బలిదాన్ దివస్ గా పురస్కరించుకుని ఆదివారం బీజేపీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయం వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలలు వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత మరియు పురోగతికి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయం అని ,ఆయన చేసిన కృషికి, దూరదృష్టిగల నాయకత్వానికి ప్రతి భారతీయుడు రుణపడి ఉండాలి అని అన్నారు. బలమైన మరియు సంపన్నమైన దేశం గురించి ఆయన మనకందరికీ స్ఫూర్తినిస్తూ మరియు భారతదేశ భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలను నెరవేర్చడానికి ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, సురేష్ రాజు, సునీత వర్మ, అనసూయమ్మ, షబ్బీర్ అహ్మద్, వెంకట సుబ్బమ్మ, తోట రామయ్య, రమణ, ఆదినారాయణ, మురళి, బాలు, ప్రసాద్ రెడ్డి, తోట శివ, గోపాల్, రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనతా పార్టీ పితామహుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ పితామహుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతినీ నిర్వహించారు ఆదివారం జమ్మలమడుగు భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు దివంగత నేత, కీర్తిశేషులు భారతీయ జనతా పార్టీ పితామహుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి ఏపీ బీజేపీఉపాధ్యక్షుడు జమ్మలమడుగు ఎమ్మెల్యే . సి. ఆదినారాయణ రెడ్డి రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీ. సి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షుడు సి. రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జమ్మలమడుగు నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ జి.జె. కొండయ్య, భారతీయ జనతా పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇరగం రమణా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాము లేటి జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి జమ్మలమడుగు మండల అధ్యక్షులు వెంకటేష్ 9వ వార్డు కౌన్సిలర్ బాణా శివ రామలింగారెడ్డి జిల్లా కిసాన్ కోశాధికారి లక్ష్మీనారాయణ జిల్లా మహిళా అధ్యక్షులు మల్లీశ్వరి మల్లికా పాల్లూరు చంద్రశేఖర్ రెడ్డి జమ్మలమడుగు నాయకులు బండి సుబ్బరాయుడు పెద్ద దండుల్లూరు రమేష్ రెడ్డి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఓ గొప్ప హిందుత్వవాది

### బిజెపి సీనియర్ నాయకులు రమణా రెడ్డి ఘననివాళి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : భారతదేశ అభ్యున్నతికి ఎనలేని సేవలు అందించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ఓ బహుముఖ ప్రజ్ఞాశాలి అని బిజెపి సీనియర్ నాయకులు రామిరెడ్డిగారి పల్లి రమణారెడ్డి కితాబునిచ్చారు.ఆదివారం భాజపా నాయకులు పచ్చిపాల వసంత కుమార్,గంధర్వరెడ్డి,కృష్ణప్ప,బాలసుబ్రహ్మణ్యం యాదవ్,కిరణ్ తదితరులతో కలిసి శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదిన దివస్ ను జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని,ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని కొనియాడారు.1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడన్నారు. హిందూ మహాసభ,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడన్నారు. కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ కలకత్తాలోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెసు వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించాడన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం అప్పటి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పని చేశాడని గుర్తుచేశారు.1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని 1951లో జనసంఘ్ పార్టీని స్థాపించి,ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1953వ సంవత్సరం వరకు కొనసాగాడన్నారు.ఆయన సేవలను ప్రతి భారతీయుడు గుర్తుపెట్టుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# అయ్యన్నకు స్పీకర్ పదవి ఇవ్వడం సమర్థతకు పట్టం కట్టినట్టే

### టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



చెన్నూరు మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ కష్టాల్లో ఉంటే వెన్ను చూపక పార్టీ కార్యకర్తలు కోసం ప్రతిపక్షంతో పోరాటం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతకాయల అయ్యన్న పాత్రుడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా నియమించడం సమర్థతకు పట్టం కట్టినట్టుందని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడి నీయామకం పట్ల కార్యకర్తలు ప్రజలు హర్షము వ్యక్తం చేస్తున్నారన్నారు.ఏ పదవి ఇచ్చేనా పదవికి వన్నె తెచ్చే నాయకుడు అయ్యన్న పాత్రుడన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయల్లో 7 సార్లు ఎమ్మెల్యే,1 సారి ఎంపీ,నాలుగు సార్లు మంత్రిగా, పొలిట్ బ్యూరో సభ్యునిగా కొనసాగడం అంటే ఒక చరిత్రేనన్నారు. అసెంబ్లీని సజావుగా నడిపించి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారి వారి నియోజకవర్గాల ప్రజల కష్ట నష్టాలు కావాల్సిన సౌకర్యంములు మంచి ప్రశాంత వాతావరణం కల్పించి చర్చ జరిగే విదంగా అవకాశం కల్పించి సభా మర్యాదలను, సాంప్రదాయమును కాపాడుతారన్నారు.మళ్ళీ అసెంబ్లీలో పాతకాలం సమావేశాలు మాదిరి జరిగి ప్రజలు మన్ననలు పొందే విదంగా సాగుతాయన్నారు. అయ్యన్న పాత్రుడు స్పీకర్‌గా ఎన్నికైన అనంతరం అయన వద్దకు అన్ని రాజకీయా పార్టీలు ఎంపీలు,ఎమ్మెల్యేలు నాయకులు శుభాకాంక్షలు తెలిపి మద్దతు తెలిపారన్నారు.అయితే వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఆ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపక పోవటం ప్రజల తీర్పును అగర్వపరిచినట్టేనన్నారు.

# పట్టణంలోని 35 వార్డులలో ఉన్న మంచినీటి సమస్య పరిష్కరించాలి

### సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను




బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న 35 వార్డులలో మంచినీటి సమస్య పరిష్కరించకపోతే తీవ్రమైన పోరాటం చేపడుతామని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం బద్వేలు పట్టణ కార్యదర్శి కె.శీను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అధ్యక్షతన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఉద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శీను మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో 35 వార్డులలో ఈ మధ్యకాలం తీవ్రమైనటువంటి నీటి సమస్య ఉందని వాటిని పరిష్కరించడంలో మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు విఫలమయ్యారని వారు తెలిపారు సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, జ్యోతి బస్ కాలనీ, నూర్ భాషా కాలనీ, రిక్షా కాలనీ, మార్తమ్మనగర్, సుమిత్ర నగర్ లాంటి చోట్ల నీటి సమస్య తీవ్రంగా ఉందని అనేక దఫాలుగా అధికారులకు తెలియజేసినప్పటికీ వారి పాటించకపోవడం సిగ్గుచేటు అన్నారు. సుందరయ్య కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని గతంలో ఉన్నటువంటి మున్సిపల్ కమిషనర్ బోరు వేయడం జరిగింది కానీ ఇంతవరకు కనెక్షన్ ఇచ్చినటువంటి పాపానపోలేదన్నారు అలాగే కొన్నిచోట్ల బ్రహ్మ సాగర్ నుండి మంచినీటి పైపులను కూడా సక్రమంగా వేయలేదని అనేక దపాలుగా అధికారులకు తెలియజేసినప్పటికీ వారు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మంచినీటి సరఫరా చేయాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తక్షణమే సుందరయ్య కాలనీలో మోటర్ కనెక్షన్ ఇవ్వాలని పైపులు లేని చోట పైపులు కనెక్షన్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ బ్రహ్మయ్య అనంతమ్మ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గంగనపల్లి నాగార్జున ఉపాధ్యక్షులు ఉప్పులూరి ఆంజనేయులు ఇమ్మానీలు జి.రమణ మల్లికార్జున డివైఎఫ్ఐ మహిళా కో కన్వీనర్ నాగలక్ష్మి మహిళా ఐద్వా సంఘం నాయకురాలు బాలమ్మ మస్తాన్ బీ ఖాదర్ బీ కైరున్ బీ రామలక్ష్మమ్మ సిఐటియు పట్టణ కోకన్వీనర్ పి.సి.కొండయ్య నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మల్లూరు అమ్మకు పూజలు



చిన్నమండెం మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తపల్లి మల్లూరు గ్రామాల మధ్య గల మండవ నది తీరాన వెలిసినటువంటి మల్లూరమ్మకు ఘనంగా ఆదివారము పూజలు నిర్వహించారు అమ్మవారి ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగినట్లు పూజారి కృష్ణయ్య తెలిపారు మల్లూరు కొత్తపల్లి గ్రామాల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అమ్మవారి ఆశీర్వాదాలు పొందడం కోసం చెల్లించుకోవడం కోసం రావడం జరిగినట్లు ఆయన తెలిపారు అమ్మవారికి కోళ్లు పొట్టేలు బలి ఇచ్చి అక్కడే వచ్చినటువంటి వారికి పెట్టడం జరుగుతుంది ఆలయ కమిటీ చైర్మన్ చక్రపాణి రెడ్డి తెలిపారు.

## అక్రమ మద్యం ధ్వంసం



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువులో అక్రమ మద్యం అన్నమయ్య జిల్లా ఎస్ఈబి సూపరింటెండెంట్ వాల్మీకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సుమారుగా రూ.7.20 లక్షల విలువ చేసే మద్యం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ములకలచెరువు ఎస్ఈబి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడాది కాలంగా 55 కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యం 213.12 లీటర్లు, ఏపీ మద్యం 20.52 లీటర్లు, నాటు సారా 172.5 లీటర్లు స్థానిక కదిరి రోడ్డు పక్కన ఉన్న మైదానంలో ట్రాక్టర్ తో తొక్కించి ధ్వంసం చేశామని ఎస్ ఈ బి సూపరింటెండెంట్ వాల్మీకి శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. ఆయన వెంట ఎస్.ఈ.బి. సీఐ రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



ఖాజీపేట మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఖాజీపేటలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్య క్రమంలో ఖాజీపేట మండలాధ్యక్షుడు అజయ్ కార్యదర్శి మాలకొండయ్య మదన్ మారుతి భాను శివ స్వయం సేవక్ సంఘ కార్యకర్తలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు మించిన ఆస్తి లేదు

మొదటిపేజీ తరువాయి

ప్రపంచాన్ని శాసించే శక్తి మానవునికే వుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులను సోదర భావంతో చూడాలని వివరించారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని, అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారు పురస్కారాలను అందజేయడం ఆనందకరమన్నారు. అనంతరం వసంత పేట మున్సిపల్ హైస్కూల్ నుండి ఉత్తమ మార్కులు సాధించిన దివ్య శ్రీతో పాటు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పురస్కారాలను ఎమ్మెల్యే, కడప అడిషినల్ సూపరిండెంట్ ఫోలీస్ లోసారి సుధాకర్, నిర్వాహకులు చింతకుంట వెంకటసుబ్బారావు, చింతకుంట బాబు, సినీనటి అశ్విత, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు వంకదార వీరభద్రయ్య, ప్రముఖ న్యాయవాది సివి సురేష్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ వరుణ్, ఉపాధ్యాయ సంఘాల గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓ పేద దళిత యువతి వివాహానికి సారె చీర, వెండి కుంకుమ భరిణీలు కానుక



ఖాజీపేట, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని పుల్లూరు పంచాయతి పరిధిలోని పుల్లూరు హరిజనవాడకు చెందిన ఒక పేద దళిత కుటుంబానికి చెందిన చల్ల నాగేశ్వరి వివాహం సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా యువసేన తరుపున ఇరగంరెడ్డి ప్రసాద్ రెడ్డి, మిట్టా.హరి భాస్కర్ రెడ్డి కోట.శివ రెడ్డి ల ఆధ్వర్యంలో పేద యువతి చల్ల.నాగేశ్వరి కి చీర, సారె మరియు వెండి కుంకుమ భరిణీలు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఇరగంరెడ్డి ప్రసాద్ రెడ్డి మిట్టా.హరి భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతు త్వరలో ఒక సేవ సంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వార పేద ప్రజలకు మరిన్ని సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మీసాల. నాగమునెయ్య, జంభారపు నాగేంద్ర, శీలంరమేష్, వీరశెట్టి వెంకటసుబ్బయ్య, పెట్లురజిని జ్యోతి. కిరిటి పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులోని నిందితుడు అరెస్టు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం లోని రామేశ్వరం రోడ్డు లో యన్ ఎస్ ఫంక్షన్ హాల్ ముందర ప్రభుత్వ మద్యం షాప్ ప్రక్కన ఒక అతన్ని నాప బండరాయి తో తల మీద కొట్టి గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి హత్య చేశారు. ఈ సంఘటనలోని మృతుడి పేరు షేక్ అర్షద్, సన్ ఆఫ్ అహమ్మద్,వయస్సు 37 సం,, రాలు, దర్గా బజార్, ప్రొద్దుటూరు పట్టణం , వివాహం కాలేదు, ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవనం,చేస్తూ ఉండే వారు. మృతుడి అన్న అయిన పర్వాద్ ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు 302 ఐపీసీ క్రింద కేస్ నమోదు చేశారు. అరెస్టు వివరాలు ఆదివారం పట్టణము రామేశ్వరం రోడ్ లో గల ప్రభుత్వ వైన్ షాప్ వెనకాల గల పుల్లయ్య సత్రం నకు చెందిన సోమ వెంకటసుబ్బయ్య సన్ ఆఫ్ సోమ వెంకట సుబ్బన్న ను అరెస్టు చేయడం చేసి రిమాండ్ కు తరలించారు. హత్యకు గల కారణాలు మృతుడు అయిన అర్షద్ కు నిందితుడు సోమ వెంకట సుబ్బయ్య కు మధ్య గల పాత కక్ష్యలు,వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులను సదరు అర్షద్ అసభ్య పదజాలంతో దూషించినాడు అని మనస్సు లో పెట్టుకొని ప్రభుత్వ వైన్ షాప్ దగ్గర త్రాగి పడుకొని ఉన్న అర్షద్ ను అక్కడే వున్న నాప బండ రాయి తీసుకొని తలపై కొట్టి హత్య చేసినాడు. ఈ హత్య కేస్ లో నేరస్థలములో మృతుడి చిరునామా గురించి మరియు నిందితుడు ఆచూకీ గురించి ఎటువంటి ఆధారాలు లభించక పోయినప్పటికీ మృతుడి అడ్రస్ కనుక్కొని ఒక రోజు లోనే ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్టు చేసిన ఒకట వ పోలీస్ స్టేషన్ సిఐ ఎం శ్రీకాంత్, యస్. ఐ మంజునాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన చమర్తి జగన్ మోహన్ రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పార్టీ కేంద్ర కార్యాలయం నందు తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట పార్లమెంట్‌లో మొన్న జరిగిన ఎన్నికలలో ఫలితాల గురించి, జయాలు అపజయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రాజంపేట పార్టీ ఓటమికి గల పలు విషయాలను అడిగి తెలుసుకుని, పూర్తిస్థాయిలో పార్టీ ప్రక్షాళనకు నిరంతరం కృషి చేయాలని తెలియజేశారు. రాజంపేట పార్లమెం టు పరిధిలో నాలుగు స్థానాలు కూటమి అభ్యర్థులు విజయం సాధించడం, మిగిలిన స్థానాలలో తక్కువ మెజార్టీతో ఓటమి చెందిన విషయాలపై కార ణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకునికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, రాజంపేట పార్లమెంటులో టిడిపి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పార్లమెంటు అధ్యక్షులు జగన్ మోహన్ రాజు కు సూచించారు.

## వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి



పెనగలూరు, మేజర్ న్యూస్ : శ్రీ సంతాన వేణు గోపాల స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా నేడు ఎని మిదవ రోజు రథోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి గ్రామానికి రావడం జరిగింది వారిని మేళతాళాలతో ఆలయం వద్దకు తీసుకుని వెళ్లి స్వామి వారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు చెంచు శుభనరసయ్య స్వామి వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జిలకర సుబ్బయ్య తాటి బోయిన ధనయ్య ఆలయ కమిటీ మెంబర్ మరియు నియోజకవర్గ కార్య నిర్వహణ కార్యదర్శి మరియు కోలా మురళి నియోజకవర్గం వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి షేక్ షామీర్ భాష రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి డాక్టర్ రామ కృష్ణ పుచ్చకాయల రవికుమార్ కొత్తపల్లి కళాచంద్ర తదితర కూటమి నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, మైలవరం, పెద్దముడియం,

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, పెనగలూరు. గాలివీడు

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468
8897594213

# ప్రకృతిలో దొరికే పండ్లను తినకుండా అసలు ఉండవద్దు

## ప్రకృతిలో దొరికే పండ్లతో అనేక రోగాలు మటుమాయం

## బంకీరు పండ్లతో అనేక లాభాలు ఉన్నాయి



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రకృతి మనకు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన పండ్లను కూడా ప్రసాదించింది. అటువంటి పండ్ల చెట్లల్లో బంకీరు చెట్టు కూడా ఒకటి. దీనినే విరిగి కాయల చెట్టు, నక్కెర పండ్ల చెట్టు, బంక నక్కెర చెట్టు, యంక కాయల చెట్టు అని కూడా పిలుస్తారు. ఈ చెట్లు మనకు ఎక్కువగా గ్రామాల్లో, రోడ్ల పక్కన కనిపిస్తాయి. చాలా మంది ఈ నక్కెర పండ్లను ఎంతో ఇష్టంగా తింటారు. పండిన కాయలు మరింత రుచిగా ఉంటాయి. ఈ కాయలు లోపల బంక లాగా తియ్యగా ఉంటాయి. కొందరు ఈ నక్కెర కాయలతో పచ్చడి చేసుకుని కూడా తింటారు. దీనిని ఇంగ్లీష్ లో ఇండియన్ చెర్రీని అని, హిందీలో లసోరా, లసోడా అని పిలుస్తారు. ఈ కాయలు గుత్తుగుత్తులుగా కాస్తాయి. ఈ చెట్టును అలాగే ఈ పండ్లను ఎంతో కాలంగాతః చెట్టు ప్రతి భాగం కూడా ఔషధ గుణాలను, యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ బయోటిక్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ బ%శీ%కీరు పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో కూడా లభిస్తాయి. ఈ బంకీరు పండ్లల్లో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. బంకీరు పండ్లల్లో క్యాల్షియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, కాపర్, జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల శరీరానికి మేలు కలుగుతుంది. శరీరానికి చలువ చేస్తుంది. అలాగే రక్తదోషాలు పోతాయి. ఈ పండ్లను తినడం వల్ల లైంగిక సమస్యలు తొలిగిపోయి లైంగిక సామర్థ్యం మెరుగుపడుతుంది. పురుషులు ఈ పండ్లను తీసుకోవడం వల్ల వారిలో వీర్య కణాల సంఖ్య పెరుగుతుంది. ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు.అలాగే బంకీరు పండ్లను తినడం వల్ల జీర్ణ సామర్థ్యం పెరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి సమస్యలతో బాధపడే వారు ఈ పండ్లను తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి ఈ పండ్లను చాలా తక్కువగా తీసుకోవాలి. రోజూ పది పండ్ల కంటె ఎక్కువగా తీసుకోకూడదు. అలాగే విరిగి చెట్టు ఆకులకు తలనొప్పిని తగ్గించే గుణం ఉంది. ఈ చెట్టు లేత ఆకులను పేస్ట్ గా చేసి నుదుటిపై రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కొంత సమయానికి తలనొప్పి తగ్గుతుంది. అలాగే ఈ చెట్టు బెరడును పేస్ట్ గా చేసి చర్మ సమస్యలు ఉన్న చోట లేపనంగా రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే ఈ చెట్టు బెరడును నీటిలో వేసి మరిగించాలి.తరువాత ఈ నీటిని వడకట్టగా వచ్చిన కషాయాన్ని నోట్లో పోసుకుని పుక్కిలించాలి. ఇలా చేయడం వల్ల దంతాలు, చిగుర్లు ధృడంగా, ఆరోగ్యంగా మారతాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. నోటి పూత కూడా తగ్గుతుంది. నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఈ బెరడు కషాయంతో గాయాలను కడగడం వల్ల గాయాలు త్వరగా మానుతాయి. ఈ విధంగా బంకీరు పండ్లు, చెట్టు మనకు ఎంతగానో మేలు చేస్తాయని వీటిని ఉపయోగించడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ పతంలో ఎస్‌టియూ పాత్ర అద్వితీయం

## ఎస్‌టియూ ఏ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : 77 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమ పథంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం పాత్ర అద్వితీయమైనదని అపూర్వమైనదని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఆదివారం పులివెందుల పట్టణంలో నూతన సొంత భవనంలో ఎస్టియు ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ ఏడు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు ఎనలేని కృషి చేసిందని మొదటి పే రివిజను సాధనలోను, ట్రిపుల్ బెనిఫిట్ స్కీమ్ సాధించి పెట్టడంలో అలాగే అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయించడంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం లోని ఆనాటి నేత వీణా విజయరామరాజు నుంచి నేటి నేత కత్తి నరసింహారెడ్డి గారి వరకు వారి పాత్ర అసమాన్యమైనదని పేర్కొంటూ! ప్రస్తు తం రాష్ట్రవ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల్లోనూ జిల్లా ప్రధాన పట్టణాల్లోనూ సొంత భవనాలు కలిగి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అవసరం ఉన్న ప్రతి క్షేత్రంలో ఉపాధ్యాయుల సేవలో ఎస్టియు ప్రధాన భూమిక వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల అనంతరం ఉద్యోగ ఉపాధ్యాయుల వ్యతిరేకత ఎదుర్కొన్న ఆనాటి పాలకులు నేడు ప్రతిపక్షంలో కూర్చున్నారని రాబోవు రోజుల్లో అధికార పార్టీలోని ప్రభుత్వ పెద్దలతో చర్చించి ఉపాధ్యాయులకు చెందిన ఆర్థికపరమైన సమస్యలు మరియు ఆర్థికేతర అంశాలకు చెందిన సమస్యల పరిష్కారం పైన దృష్టి నిలుపుతామని విద్యాశాఖ మంత్రి వద్ద మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద సమస్యలు ఏకరువు పెట్టి పరిష్కారానికై పాటుపడుతామని వారు పునరుద్ఘాటించారు. అందులో భాగంగా 117 జీవోను రద్దు చేసేలా , ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయ్యేలా పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్లకు ఎటువంటి వృత్తిపరమైన సమస్యలు తలెత్తకుండా , తల్లికి వందనం లాంటి ప్రతిష్టాత్మకమైన పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు పరిమితం చేసేలా గత ప్రభుత్వం వద్ద ఉన్న ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించేలా, 12వ పిఆర్‌సికి సంబంధించిన మధ్యంతర భృతి ప్రకటించేలా సమర్థవంతమైన ప్రాతినిధ్యం పాలకుల వద్ద చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎల్ సాయి శ్రీనివాస్ మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ కత్తి నరసింహారెడ్డి కడప జిల్లా ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష సంగమేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు సుధాకర్ రెడ్డి రమణారెడ్డి బాలగంగి రెడ్డి రషీద్ ఖాన్ శ్రీ ఎస్ దాదా పీర్ ఏవి సుధాకర్ రెడ్డి అంగడి నాగేంద్ర భాస్కర్ రెడ్డి మల్లేశం పులివెందుల తాలూకాలోని వివిధ మండలాల ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులివెందుల ప్రాంత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాములోరికి గుత్త ఎగనామం



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం. సంధ్యాలపల్లె రాములవారి గుడికి సంబంధించిన ఏడు ఎకరాల భూమి గత ఐదుసంవత్సరాల నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకులు గుడికి ఒక్క రూపాయి కూడా గుత్త ఇవ్వకుండా. ఏక పక్షంగా వారి ఆధీనంలో ఉంచుకొని సాగు చేసుకొని అనుభవిస్తున్నారు. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు వేలం వేయమని అడిగినా గడిచిన ఐదు సంవత్సరాలుగా దాటి వేస్తూ గుడితో రాజకీయం చేస్తూ పబ్బం గడుపుటన్నారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంతో గ్రామ ప్రజలు వై.యస్.ఆర్.సి.పి నాయకుల ఆగడాలను అడ్డుకట్ట వేస్తూ గ్రామ ప్రజలు , పోలీసు వారి సమక్షంలో పారదర్శకంగా వేలం నిర్వహించారు. వేలంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వేళలో సదరు గ్రామానికే చెందిన యర్రనాగు సూర్య చంద్ర ప్రతాప్ రెడ్డి ఏడు ఎకరాలకు గాను 90 వేలకు సాగు చేసుకొనుటకు వేలం దక్కించుకున్నారు. సరుదు మొత్తాన్ని గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో బ్యాంకులో డిపాజిత చేవారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పురస్కరించుకుని అమ్మవారి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం ఆలయంలో అంకా ల మ్మ తల్లి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిట కిటలాడగ వైయస్సార్ జిల్లా, అనంతపురం జిల్లా లకు చెందిన పలువురు భక్తులు అమ్మవారికి మేకలు పొట్టేళ్ళు కోళ్లు బలి ఇచ్చి భక్తిని చాటుకున్నారు. వాటిలో భాగంగా ఆలయ నిర్వాహణ ఏర్పాటు చసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం విందు బోజనాలతో ఆలయ పరిసరాలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరటి పంట రక్షణ కోసం సరికొత్త ప్రయోగం

## రక్షణ కవచంగా చర్మాకోల్ లేదా ఈత మండలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : అరటి పంట సంరక్షణ కోసం అన్నదాతలు సరికొత్త ప్రయోగం చేపడుతున్నారు. పంటకు రక్షణ కవచంగా చర్మాకోల్ లేదా ఈతాకులు ఉపయోగిస్తున్నారు. మొలక దశలో పంటను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు పెద్ద పెద్ద చదువులు సాంకేతిక విద్య వంటి ఉన్నత చదువులు చదవాల్సిన అవసరం లేదని వారికి ఉన్న పరిజ్ఞానం మేరకు వివిధ రకాల పద్ధతులను పాటిస్తూ ఆశించిన ప్రయోజనాలను రైతులు సాధిస్తున్నారు మన రైతులు. ఇందుకు అరటిపంట ఒక ఉదాహరణ. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో రైతులు అరటిపంటరక్షణకు చర్మకోల్ లేదా ఈతాకులు ఉపయోగిస్తున్నారు. విపరీతమైన ఎండలకు అరటి పిలక ఎదగాలంటే చాలా కష్టం. అవి ఆదిలోనే చనిపోయే అవకాశం కూడా ఉందని రైతులు చెబుతున్నారు. ఈ స్థితిలో పిలక కొంత ఎదుగుదల వచ్చేవరకు చర్మకోల్ లేదా ఈ తాకులు ఉపయోగించడం కనిపిస్తోంది. పిలక దశలో చర్మకో లేదా ఈతకులు ఇటువంటి పద్ధతులకు సుమారు ఎకరాకు ఐదు నుంచి 8 వేల రూపాయల వరకు ఖర్చు వస్తుందని రైతులు వెల్లడించారు. అదే విధంగా వేరుశనగ పంటకు కూడా రైతులు సరికొత్త పద్ధతులను అనుసరిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో పంట పొలాలకు అడవి జంతువుల బెడద ఎక్కువైంది. ఈ స్థితిలో పంట చుట్ట గతంలో విద్యుత్ తీగలు వేసేవారు. అయితే అది ప్రాణాపాయం అని భావించిన రైతులు కొత్త పద్ధతులు ఎంచుకున్నారు. పొలం చుట్టూ చీరలు అమర్చడం చేస్తున్నారు. దీనివల్ల అడవి జంతు వులు పంట పొలాల్లోకి రావని చెబుతున్నారు. ఇలా పంట రక్షణ కోసం రైతులు వివిధ రకాల పద్ధతులను పాటిస్తున్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : పులివెందుల నియోజ కవర్గం సింహాద్రిపురంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీకి బిజెపి నాయ కులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంల భాగంగా ఆదివారం సింహాద్రిపురం శ్రీ. చౌడేశ్వరి దేవి ఆలయంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థా పకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి నాయకుల పూలమాల వేసి నివాళులు అర్పించి వారి జ్ఞాపకాలు స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు కుమ్మెత్త లక్ష్మీ నారాయణరెడ్డి రాంప్రకాష్ రెడ్డి, ద్వారకనదరెడ్డి, నల్లయ్యా మీడియా ప్రతినిధి బాలక్రిష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.